ప్రకాశం జిల్లా తేది:11.10.2022

ఒంగోలు రూరల్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన గుంటూరు రేంజ్ డి.ఐ.జీ శ్రీ డాక్టర్ సీ.యం.త్రివిక్రమ్ వర్మ ఐపిఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు

లాంగ్ పెండింగ్ కేసులు, క్లిష్టమైన గ్రేవ్ కేసుల ఛేదింపునకు పోలీసులకు దిశానిర్దేశం చేసిన డీఐజీ గారు

సమర్థవంతమైన నివారణ చర్యల ద్వారా ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగాం:గుంటూరు రేంజ్ డి.ఐ.జీ గారు

వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు గుంటూరు రేంజ్ డి.ఐ.జీ *Dr.* శ్రీ సియం త్రివిక్రమ్ వర్మ ఐపిఎస్ గారు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ గారు ఒంగోలు రూరల్ సర్కిల్ ఆఫీస్ ను సందర్శించారు. ముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, సర్కిల్ కార్యాలయ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలో నమోదైన మర్డర్, ప్రాణాంతక రోడ్ ప్రమాదాలు, పోక్సో, రేప్ కేసులు మరియు పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. సర్కిల్ ఆఫీస్ లోని క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీలు మరియు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. సర్కిల్ పరిధిలో ఉన్న మద్దిపాడు, చీమకుర్తి, సంతనూతనపాడు, నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్లకు సంబంధించి విచారణ దశలో ఉన్న లాంగ్ పెండింగ్ కేసులు, క్లిష్టమైన గ్రేవ్ కేసుల్లో పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు డీఐజీ గారు దిశానిర్దేశం చేసారు.

సర్కిల్ లోని పోలీస్ స్టేషన్లలో నమోదైన, రేప్, పోక్సో, *SC/ST* మరియు ఇతర కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని, సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లో వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు.

ఈ సందర్భంగా డిఐజి గారు మాట్లాడుతూ జిల్లాలో రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఒంగోలు రూరల్ ప్రాంతాల్లో సమర్థవంతమైన నివారణ చర్యలు చేపట్టామని, హైవే మొబైల్ పెట్రోల్లింగ్ ను పటిష్ట పరిచామని, అదే విధంగా హైవే మొబైల్ లకు జిపిఎస్ అమర్చి పెట్రోలింగ్ తీరును నిరంతర మానిటరింగ్ చేస్తూన్నమని, తద్వారా గత రెండు నెలల్లో ప్రాణాంతక ప్రమాదాలు, హైవే ప్రమాదాలు తగ్గాయని అన్నారు. రౌడీ షీటర్ల కదలికలు మరియు కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేశామని, దొంగతనాలు, గర్ల్ మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించామని, భూ వివాదాలు, పాత

గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వర రావు ,అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్ రావు, ఒంగోలు డిఎస్పీ యు. నాగరాజు, *DSB DSP* బి.మరియాదాసు, ఒంగోలు రూరల్ సిఐ ఆర్. రాంబాబు, సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




ONGO
E OFFICE
ప్రకాశం పోలీస్





